## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**



శామీర్‌పేటఉమ్మడిమండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలుఘనంగా జరిగాయి. శనివారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగ చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషదారణలతో ఆట,పాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.వివిధ గ్రామాల్లోని ఇళ్లలోనూ శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పిల్లలను ఉత్సాహ పర్చటానికి శ్రీకృష్ణ, గోపికల వేషదారణలు అలంకరణలతో అందరిని వారు ఆకట్టుకున్నారు. శామీర్‌పేట,మూడుచింతలపల్లి మండలా ల్లో, తూంకుంట మున్సిపాల్టీల్లోనూ శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## కోట్ పల్లి ప్రాజెక్టులో తిరంగ బోట్ ర్యాలీ



**ధారూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్టులో శనివారం జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్, ప్రోగ్రెసివ్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరంగా బోట్ ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా బోట్ ర్యాలీలో లైఫ్ గార్డ్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాములు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ స్వతంత్ర సమరయోధుల ు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. స్వతంత్ర సమరయోధుల ఆశయాల ు ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు.

## కర్మాగారం ఆధునీకరణకు కృషి చేయాలి



**తాండూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త** : వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలోనే అత్యంత పురాతనమైన.. ఆసియా దేశాలలో ఆధునీకరించబడిన సాంకేతిక పరిజ్ఞానాలతో ఒకటిగా పేరుగాంచిన సిసిఐ సిమెంట్ కర్మాగారం ఆధునీకరణకు కృషి చేయాలని సిసిఐ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు శనివారం తాండూరుకు వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. తాండూరు మండలం కరణ్‌కోట్‌లో ఉన్న సిసిఐ కర్మాగారంలో ప్యాకింగ్ ప్లాంట్, సిమెంట్ మిల్లు, బొగ్గు మిల్లు, నిల్వ కోసం క్లింకర్ సిలో ఆధునీకరణ కోసం సిసిఐ నిధిలో అందుబాటులో ఉన్న రూ.70కోట్లు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరారు. కార్మగారం 1982లో స్థాపించబడిందని, 1987లో వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఆసియా దేశాలలో ఆధునీకరించబడిన సాంకేతిక పరిజ్ఞానాలతో ఒకటిగా పేరుగాంచిన సిసిఐ సిమెంట్ కర్మాగారం 44 సంవత్సరాల తరువాత ఇప్పుడు కర్మాగారం భారత దేశంలో ఓల్డ్ టెక్నాలజీస్ సిమెంట్ కర్మాగారంగా మారిందని అన్నారు. ఉద్యోగుల పదవి విరమణ కారణంగా మానవశక్తి తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా కర్మాగారాన్ని బతికించడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు చీరస్మరణీయం



**చేవెళ్ల, ఆగస్టు16,** ప్రభాతవార్తమాజీ ప్రధాని వాజ్‌పేయి సేవల చీరస్మరణీయమని, రాజకీయ చరిత్రలో అజరామరమైన నాయకుడిగా నిలిచిపోయారని చేవెళ్ల మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి వర్దంతిని పురస్కరించుకుని అయన చిత్రపటానికి పూలమాలలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి,కవిత్వం, ప్రసంగాల లోతు ప్రజలకు ఎప్పటికి ప్రేరణ,దేశ అభివృద్ధి, సుశాసనానికి అయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రధనిగా తీసుకున్న నిర్ణయాలు సుస్దిర అర్దిక విధానాలు అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతిష్టను పెంచిన ఘనత అయనకు మాత్రమే దక్కిందన్నారు.అయన చూపిన మార్గంలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు కుంచం శ్రీనివాస్,జై శంకర్, పత్తి సత్యనారాయణ, క్రిష్టారెడ్డి,అశోక్,రాజు, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గణేష్,బార్గవ్‌రెడ్డి, ప్రకాష్,కురుణాకర్,పాగావెంకటేష్,చాకలి శ్రీనివాస్, రవి,లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి,జయసింహారెడ్డి,ప్రవీణ్ పాల్గోన్నారు.

## వాజ్‌పేయికి ఘన నివాళి



**మేడ్చల్, ఆగస్టు 16. ప్రభాతవార్త** ః మాజీ ప్రధాని, స్వర్గీయ అటల్ బీహారీ వాజపేయి వర్ధంతి మేడ్చల్ మున్సిపాలిటీలో శనివారం బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అటల్ బిహారీ వాజపేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, పట్టణ మాజీ అధ్యక్షుడు నర్సింగ్ రావు, పార్టీ సీనియర్ నాయకుడు పాతూరి సుధాకర్ రెడ్డి, బీజైవైఎం రాష్ట్ర నాయకుడు రాగం అర్జున్, నాయకులు మైసరి రాజు వంజరి, లవంగ శ్రీకాంత్, జకట బాబు రాజు, అవినాష్ చారీ, రాగం అర్జున్, బొజ్జ రాఘవ రెడ్డి, వంశీ, బచ్చు కృష్ణ ప్రియ మల్లారెడ్డి, తోట అనిత, పుష్ప మల్లారెడ్డి, ఎల్లంపేట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారం

**మేడ్చల్, ఆగస్టు16, ప్రభాతవార్తః**

విద్యార్థులు ఇష్టంతో శ్రద్ధగా చదువుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలోని డబిల్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వీర్లపల్లి అంజిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పది మంది విద్యార్థులకు రూ. 1.5 లక్ష నగదు పురస్కారం, ప్రశంస పత్రాలను ప్రసాద్ సీడ్ పరిశ్రమ యాజమాన్యంతో కలిసి రాజమల్లారెడ్డి అందజేశారు. అధ్యక్షురాలు దుద్దు మీన, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, మాజీ ఉప సర్పంచ్ ఎర్ర సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి సుంచు సత్యనారాయణ, నాయకులు తలారి అశోక్ ముదిరాజ్, హరిప్రసాద్, తాళ్ళనర్సింహ,కంబాల మహేష్, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్, లయోలా కళాశాల అద్యాపకులు,

## చేవెళ్ల అభివృద్ధే ఎమ్మెల్యే కాలే యాదయ్య లక్ష్యం

**అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు**

**-గ్రామాలు అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి సాధ్యం**

**-రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**

**చేవెళ్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

చేవెళ్ల నియోజకవర్గ అభివృద్దే ఏమ్మేల్యే కాలే యాదయ్యలక్ష్యంగాపనిచేస్తూ ముందుకు సాగుతున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. శనివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల నుండి మల్కాపూర్ వరకు 3 కోట్ల 35 లక్షల రూపాయల నిధులతో మంజూరైన బీటీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు.అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలో కోటి 30 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్యతో కలిసి ప్రారంబించారు.ఈ సందర్బంగా రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేస్తామన్నారు. గ్రామాలు అభివృద్ధి చేందినప్పుడు మాత్రమే రాష్ట్రం అభివృద్ధి సాద్యపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు రోడ్డు మార్గం మంచిగా ఉన్నప్పుడు అభివృద్ధి సాద్యపడుతుందన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయకపోవడంతో రోడ్లన్ని గుంతల మయంగా మారాయన్నారు.రోడ్లనిర్మాణాలను పట్టించు కోలేదన్నారు .చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య తన సోంత గ్రామమైన చించల్‌పేట్‌ను, స్వంత మండలం నవాబ్‌పేట్‌తో పాటు నియోజకవర్గంను కూడ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అయన హయంలోనే నియోజకవర్గం అభివృద్ధి చేందిందన్నారు. ఏ పార్టీలో ఉన్న అభివృద్దే అయన మంత్రంగా పని చేయడం అయన నైజమన్నారు. గతంలో సిఎంతో డైరెక్ట్‌గా ప్రస్తుతం సిఎంతో డైరెక్ట్‌గా నియోజకవర్గ కోసం నిధులు మంజూరు చేయింయయుకుంటున్న ఎకైక ఏమ్మేల్యే కాలే యాదయ్య అన్నారు.

రంగారెడ్డి జిల్లాకు పంచాయతీ రాజ్ శాఖకు 1583 పనులకు 571 కోట్ల రూపాయలను మంజూరు చేశామన్నారు.ఇప్పటి వరకు 1583 పనులు పూర్తికావడంతో 132 కోట్ల రూపాలయను విడుదలచేశామన్నారు.చేవెళ్ల నియోజక వర్గంలోని 9పనులకు 25 కోట్ల 10 లక్షల రూపాయలను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటేశం, పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం, చేవెళ్లమార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి.రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు,జెఎల్ఆర్, మాజీ ఎంపిటిసిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,గుండాలరాములు,మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,పడాల ప్రభాకర్, బండారి శైలజ ఆగిరెడ్డి,రాంచంద్రయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వీరేందర్‌రెడ్డి,చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి ,సోలిపురం బల్వంత్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, ఆగిరెడ్డి, మదుసూదన్ గుప్తా, మంగలి యాదగిరి మహిళ నాయకు రాలు గోనే సరితాప్రతాప్‌రెడ్డి పాల్గోన్నారు..



ముడిమ్యాల-మల్కాపూర్ వరకు మంజూరైన బిటిరోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య

## మహేశ్వరం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలి



మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

రంగారెడ్డి **అర్బన్, ఆగష్టు 16, ప్రభాతవార్త :** మహేశ్వరంనియోజకవర్గాన్నిఅన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కిచ్చన్నలక్ష్మారెడ్డి కంకణ బద్ధులైముందుకు సాగుతున్నారు. తనతోపాటు అందరూకలిసి కట్టుగా పనిచేయాలని, రాష్ట్రంలో ప్రజల కోసం నిజమైన ప్రజాపాలన సాగుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలుగన్నఫ్యూచర్‌సిటీ మహేశ్వరం నియోజక వర్గం ఉండడం అందుకు అనుకూలంగా ఆయన పనిచేస్తున్నారు. ఒక్కొక్కటిగా అభయహస్తం హామీల అమలు ఇంటింటా సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. ఇందిరమ్మ గ్రామసభల ద్వారా 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకూ అభయహస్తం గ్యారంటీల కోసంప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదేలక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి జిల్లాలో నియోజకవ ర్గాన్ని వివిధ రంగాలలో అగ్రగామిగా నిలపాలని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికృషి చేస్తున్నారు.

అంకితభావం,నీతి,నిజాయితీ,,నిస్వార్థంగా, పారదర్శకంగా పనిచేస్తూ నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. అభివృద్ధిలో రాజధాని అనుసంధాన నగరాలలో ఒకటిగా నిలిచి, పెట్టుబడులను ఆకర్షించడంలో పరిశ్రమలను స్థాపించడానికి, అవసరమైన అన్ని మౌలిక వసతులు కలిగి ఉండడంతో యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అవకాశాలను కల్పించనున్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టీజీఐఐసీ ద్వారా చేపడుతున్న నెట్ జీరో సిటీ, ఫోర్త్‌సిటీ ఏర్పాటులో భాగంగా మీర్‌ఖాన్‌పేట్, ముచ్చర్ల వేదికగా సుమారు రూ.100 కోట్ల వ్యయంతో నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయంతో పాటు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.ప్రాంతాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ ఏర్పాటులో స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వేగంగా ఆ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచించడంలో ముఖ్య భూమిక పోషించారు. నియోజకవర్గంలోనివిలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాదారుల బారిన పడకుండాఅధికారులకు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆధ్వర్యంలో రెండు టాస్క్‌ఫోర్స్ కమిటీల ఏర్పాటు చేశారు.

ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం ఆరు గారెంటీలో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ మహిళల ప్రభుత్వం మన్ననలు పొందుతుంది. రూ.500కే వంటగ్యాస్ సిలిండర్‌మహిళల కష్టాలను తెలుసుకున్న కాంగ్రెస్ సర్కార్ మహాలక్ష్మీ పథకం కింద రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ అందించి మహిళకు నియోజకవర్గంలో ఈ పథకంకిందకుటుంబాలకు లబ్ధి చేకూరిందని,సిలిండర్లకు గాను రూకోట్లు సబ్సిడీకింద ప్రభుత్వం చెల్లించింది.లక్షల కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్..గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగించిన. కుటుంబాలకు జీరో బిల్ జారీ చేయడంతో జీరో బిల్లులకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ...కోట్లు సబ్సిడీగా లబ్ధి పొందారు. ఇందిరమ్మ ఇళ్లుపేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మఇళ్ల పేరుతో నియోజకవర్గంలో 3,500 ఇళ్ల పంపిణీ చేసి నిర్మించడంలో కెఎల్ఆర్ కీలక భూమిక పోషించారు.

## కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

మొయినాబాద్, అగస్టు 16, ప్రభాతవార్త : మొయినాబాద్ మున్సిపల్ కమిషన్ తీరు ఎన్నటికి మారునని, ఇప్పటికి ఆయన పై ఎన్నో పిర్యాదులు అందినా చర్యలు తీసుకోలేదు, అదే నిర్లక్ష్యంతో జాతీయ దినోత్సవాన్ని అగౌరపరిచే విధంగా ఆయన తీరును ఎండగట్టిన మొయినాబాద్ బిఆర్ఎస్ నాయకులు, ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు ఇన్‌చార్జ్‌గా ఉన్న ప్రాంతంలో ఇంతనిర్లక్ష్యమా అంటు ఆవేన వ్యక్తం చేశారు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ,సి.డి.ఎం.ఎ అధికారులు స్పందించాలి, మొయినాబాద్ మున్సిపల్ కమీషనర్ జాతీయ దినోత్సవం పట్ల చేసిన నర్లక్ష్యానికి చర్యలు తీసుకొని వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, శనివారం మొయినాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి, అంజనిదేవి గార్డెన్‌లో పత్రికా సామావేశం ఏర్పాటుచేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొయినాబాద్‌లోని కొన్ని గ్రామాలను గ్రామ పంచాయితీ నుండి మున్సిపాలిటిలో చెర్చారు, మొయినాబాద్‌కు ఖాజామోహీనోద్దిన్ కమిషనర్‌గా బాధ్యలు చేపట్టారు, ఆయన బాధ్యతలు చేపట్టినా నాటి నుండి ఆయన ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, నేనేరాజు నేనే మంత్రి అనే తీరు, నేను కమిషనర్‌ను నేను ఎవరికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు, అనే తీరు, ఆయన సామాన్య ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు తెలిసి, కొంత మంది నాయకులు వెల్లి ఆయనతో నేరుగా మాట్లాడినప్పటికి ఆయన మాట తీరు, వ్యవహర శైలి నియంతలాగే ఉందని గతంలో ఆయన పై పుకారులు పలు ఆరోపనలు వచ్చాయి, మున్సిపాలిటిలో ఓ దళితుడు ఇంటి పన్ను కట్టలేదని, ఎలాంటి నోటీసులు లేకుండా గ్రామస్తులంతా చూస్తుండగా ఆ కుటుంబాన్ని అవమానపరిచే విధంగా ఊరంతా చూస్తుండగా ఇంటికి తాళం వేసిన పరిస్దితులు ఉన్నాయని, ఎన్ని ఆరోపనలు తనపై వచ్చినా ఇప్పటికి పై అధికారులు ఏ ఒక్కరు ఆయన పై చర్యలు తీసుకొకపోవడంతో అదే అధునుగా చేసుకొని శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం పట్ల నిర్లక్ష్యంచేస్తు, మున్సిపాలిటిలోని నాయకులు, పబ్లిక్ ఫోన్ చేసి, ఏళ్ళ నుండి గ్రామ కార్యాలయాలపై ఎగిరిన జాతీయ జెండా, ఈ రోజు ఎగరలేదు ఎందుకని ప్రశ్నిస్తే నిర్లక్ష్య సమాధానాలతో దాటివేసి, వారు ఎంత మంది చెప్పినా జాతీయజెండా ఎగరవేయాలని కోరినా ఆయన రాలేదు, ఏ అధికారిని జెండా ఎగరవేయడానికి పంపలేదు, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ వార్డు పరిధిలోని కార్యాలయాల ముందు జెండా ఎగరవేయలదు, ఫోన్‌చేసి అడుగుతుంటే, నాకు పై అధికారులు, కలెక్టర్ గాని, సిడిఎం.ఎ కమిషనర్‌గాని మాకు స్వాతంత్రదినోత్సవ సందర్భంగా జెండాలు ఎగరవేయాలని ఇన్స్‌ట్రక్చన్స్ ఇవ్వలేదనే నిర్లక్ష్య సమాధానం, ఆయన మాట్లాడితే నాకు పై నుండి పై అధికారులు సూచించలేదని చెప్పడానికి ఆయనకు కనీసం ఏమైనా ఇంకిత జ్ఞానం లేదా, ఆయనకు స్వాతంత్ర వేడుకలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వని ఆయన పై అధికారుల పై కూడ చర్యలు చేప్పటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, లేదంటే బిఆర్ఎస్ పార్టీ తరుపున ఉద్యమించాల్సి ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజామోహీనోద్దిన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యాక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి, నర్సింహ రెడ్డి, శ్రీహరి యాదవ్, నర్రోత్తం రెడ్డి, నర్సింహ గౌడ్, రవియాదవ్, ఎండి.రహుఫ్, మోత్రశ్రీనివాస్, శాబాద్ ప్రవీణ్, కర్రోళ్ళ భాస్కర్, ఎం.ఎ అలీమ్, పరమేష్‌పుసల, రాజు, జగన్‌మోహన్ రెడ్డి, రాంచెందర్, శ్రీరాములు, సురేష్, రాజు, గోపి, గణేష్, రజినికాంత్, అరివింద్, డేవిడ్, తదితరులుపాల్గొన్నారు.



## సహకార సంఘాల పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగింపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గం పదవీ కాలాన్ని మరో ఆరునెలలపాటు పొడిగించింది. రైతు సేవాసహకార సంఘాల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల, డిసిసిబిల, టిజిసిఎబి పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరునెలల పాటు రాష్ట్ర ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 9 ఎఫ్ఎస్‌సిఎస్‌లు, పిఎసిఎస్‌లు (సహకార సంఘాలు) ఉన్నాయి. అయితే వీరిఐదేళ్ల పదవీ కాలం 14ఫిబ్రవరి 2025సంవత్సరంతో ముగియటంతో ముందుగా 6నెలల పాటు పాలకవర్గంల పదవీకాలాన్ని పొడిగించింది. ఈ నెల 14వ తేదీతో ఆ సహకార సంఘాల పదవీకాలం పూర్తి కావటంతో అదే రోజు 14వ తేదీన మరో సారి ఆరు నెలల పాటు (రెండవసారి) ఆ సంఘాల పాలకవర్గం పదవీకాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ాటు, రెండవ సారి మరో ఆరు నెలల పాటు సహకార సంఘాల సహకార సంఘాల చైర్మన్ల పాలకవర్గం వారి పదవీ కాలం మళ్లీ పొడిగించటంతో స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15న రోజున సంఘం కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ పతాకాలను చైర్మన్లు ఆవిష్కరించారు. సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడిగింపుతో ఆయా సంఘాల చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, డైరక్టర్లు సంతోషంతో విధి నిర్వాహణలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఆరు నెలల వరకు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవటంతో ఇంతలో సహకార ఎన్నికలు లేనట్లు పరిస్థితిని బట్టి స్పష్టంగా చెప్పవచ్చు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు

**షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మదిన వేడుకలను శనివారం మండలంలో ఘనంగానిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులచే కృష్ణుడి, గోపికల వేషధారణ వేయించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కోలాటాలు ఆడడం, ఉట్టికొట్టడం కార్యక్రమాలు చేపట్టారు. పిల్లల వేషాధారణలుఅందరినీఆకట్టుకున్నాయి.పాఠశాలప్రధానా చార్యులు వీరయ్య, భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజేందర్ గౌడ్, శివరాజ్ గౌడ్, కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, నారాయణ, పాఠశాల ఆచార్యులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న అధికారులు

## భారీ వర్షానికి పొంగుతున్న మంజీర నది

**చిలిపిచెడ్, ఆగస్ట్ 16(ప్రభాతవార్త) :** భారీ వర్షాల కారణంగా మంజీరా నది పొంగిపొర్లుతున్న సందర్భంగా ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిలిపిచెడ్ మండల తహసీల్దార్ హెచ్చరించారు. శుక్రవారం నాడు సాయంత్రం కురిసిన భారీ వర్షానికి చిలిపిచెడ్ మండలంలో మంజీర పరివాహక ప్రాంతాలైన గంగారం, అజ్జమర్రి, బండ పోతుగల్, ఫైజాబాద్ గ్రామాలలోని తహసీల్దార్ సహదేవ్, ఎస్సై నర్సింలుతో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంజీర పరివాహక ప్రాంతాలైనటువంటి గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎగువన ఉన్నటువంటి సింగూర్ ప్రాజెక్టులోనికి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోనికి భారీ వరద వచ్చి చేరడంతో సింగూరు ప్రాజెక్టు నుండి దిగువనకు నీటిని విడుదల చేయడం జరిగిందని కాబట్టి మంజీర పరివాహక ప్రాంతాలైనటువంటి గ్రామాలలోని ప్రజలు మంజీరా నది వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే గొర్ల కాపర్లు కూడా నది వైపు వెళ్లకుండా ఉండాలని ఆయా గ్రామాలలోని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రశాంత్, ఆర్ ఐ సునీల్ చౌహాన్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫైజాబాద్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## నల్లవాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే


నల్లవాగు ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టును శనివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులోని చేరుకున్న వరద నీటి వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగితెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి, నాయకులు శంకర్ ముదిరాజ్, శ్రీను పాటిల్, మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్, పురుషోత్తం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు...పొంగుతున్న వాగులు

**సిర్గాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు పొంగిపోర్లుతున్నాయి. ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండటంతో ప్రజలు తమ ఇంటి గడప దాటి బయటకు పోలేకపోతున్నారు. మండలంలో 5.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయినట్లు రెవిన్యూ రికార్డులు ధృవీకరిస్తున్నాయి. మండలంలోని పలు వాగులు, చెక్ డ్యాంలు పొంగిపొర్లుతూ దిగువన ఉన్న నల్లవాగు జలాశయంలో కలుస్తున్నాయి.

## సింగూరు ప్రాజెక్టును సందర్శించిన సిఐ


సింగూరు ప్రాజెక్టును సందర్శిస్తున్న జోగిపేట సిఐ అనిల్‌కుమార్

**పుల్‌కల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టుకు వరద జలాలు పోటెత్తడంతో జోగిపే సిఐ అనిల్‌కుమార్ శనివారం ప్రాజెక్టును సందర్శించారు. ఎగువ నుంచి వదర ప్రవాహం అధికంగా ఉండటంతో ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుపైకి పర్యాటకులను అనుమతించడం లేదు. ప్రాజెక్టుకు కుడి, ఎడమ వైపున మునిపల్లి, పుల్‌కల్ పోలీస్‌లు ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను సిఐ తనిఖీ చేశారు. ప్రాజెక్టుపై కలియతిరుగుతూ నీటి ప్రవాహాన్ని స్థానిక నీటి పారుదల శాఖ ఏఈ శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. జల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించి జల విద్యుత్ ఉత్పత్తి తీరుతెన్నులను జెన్‌కో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిఐ అనిల్‌కుమార్ వెంట పుల్‌కల్, మునిపల్లి ఎస్ఐలు విశ్వజన్, రాజేష్‌నాయక్, జగదీష్‌లు ఉన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మనూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాసం శనివారాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి చేరుకున్న భక్తులకు గ్రామానికి చెందిన దాతల సహకారంలో అన్నదానం వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆలయానికి చేరుకున్న భక్తులకు గ్రామానికి చెందిన దవ్వూర్ లచ్చమ్మ బసుగోండ దంపతుల సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహింఆరు. భక్తులకు అన్నదానం చేసిన దాతలు డవ్వూర్ లచ్చమ్మ బసుగోండ దంపతులను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు.

## మత్స్యకారులు జాగ్రత్తలు పాటించాలి : తహసీల్దార్

**హత్నూర, ఆగస్టు 16, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు, మత్స్యకారులు తగిన జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ ఫర్హీన్‌షేక్ అన్నారు. శనివారం హత్నూర మండలం పరిధిలోని కొన్యాల బ్రిడ్జి నీటి ప్రవాహాన్ని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. నీటి ప్రవాహం పెరుగుతుండటంతో రోడ్డుపై భారీ కేట్లను ఏర్పాటు చేశామని అన్నారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని అన్నారు. పురాతన భవనాలలో నివాసాలు ఉండవద్దని తాసిల్దార్ సూచించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిన ఎదుర్కోవడానికి మండల యంత్రాంగం సిద్ధంగా ఉందని తాసిల్దార్ ఫర్హీన్ షేక్ అన్నారు. ఆమె వెంట ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.


కొన్యాల బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

# కాంజిపూర్ వంతెనను వెంటనే నిర్మించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నర్సిములు



రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

**నారాయణఖేడ్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** అకాల వర్షానికి కొట్టుకపోయిన కాంజిపూర్ వంతెనను వెంటనే నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నర్సిములు అన్నారు. సిపిఎం పల్లె బాట కార్యక్రమంలో భాగంగా శనివారం కాంజిపూర్ తండాను సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెప్పడమే కాని ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. మరమ్మతులకు వచ్చిన వంతెనలను, రోడ్లను బాగుచేయకుండా కేవలం అప్రమత్తంగాఉండాలి అని చెబితే సరిపోదని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి శాశ్వత వంతెన నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితి ఎక్కడెక్కడ ఉందో ముందస్తు మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. ఏ పాలకులు అధికారంలో ఉన్నా బ్రిడ్జి సాంక్షన్ అయిందని ఓట్ల సమయంలో గ్రామస్తులకు చెప్పన్నారు తప్ప ఎందుకు నిర్మించలేదో చెప్పాలని కోరారు. బ్రిడ్జ్ అయితే కానీ ఇప్పుడు తండా మీద నుండి సంజీరావుపేట్ కొత్తపల్లిమీదుగా కల్వేర్ట్ పిట్లం షార్ట్‌కట్ రోడ్డుగా చాలామంది ప్రజలు ప్రయాణిస్తుంటారు ఇలాంటి బ్రిడ్జిని నిర్మించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. అలాగే కాంజిపూర్ శివారులో ఐదుకుంటలు ఉన్నాయని, వాటిని బ్రిడ్జి(మత్తడి)కి పక్కభాగంలోఉన్న తూంసైజును పెంచడంతో ఐదు చెరువులు కుంటలు నింపడానికి ఉంటుంది. ఈ చెరువులో కింద నాలుగు గ్రామాలలో 5 వేల ఎకరాల వరకు పంట సాగుకు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే తండాలో సిసి రోడ్లు ఉన్నాయి కానీ మోరీలు లేక వర్షం పడడంతో నీళ్లు రోడ్డుపై పారుతూ మట్టి కొట్టుకపోయి రోడ్డుపై ఆగడంతో బురదమయం కావడం జరిగింది. దీంతో దోమలు ఈగలు పెరగడంతో గ్రామస్తులు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. అయితే పిచ్చి మొక్కలు తొలగించాలని పంచాయతి కార్యదర్శికి విన్నవించగా బడ్జెట్‌లేదని చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. గతంలో తాగడానికి రెండు బోరు బావులు వేసినా మోటార్లు బిగించకపోవడంతో తండావాసులు వ్యవసాయ బోరువద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారని చెప్పారు. బోరు మోటార్లు బిగించాలని ఎంపీడీవోకు ఫోన్‌చేసి మాట్లాడడంతో సెక్రెటరీతో మాట్లాడి వారంలో బిగిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంవద్ద వర్షపు నీరు ఆగడంతో చిన్న చెరువులాగా మారడంతో పిల్లలకు టీకాలు కానీ స్కూలుకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. నీళ్ల ఆగకుండా మొరం వేసి పైప్ లైన్ వేయాలని కోరారు. ఇప్పటికైనా ఖాంజీపూర్ సంబంధించిన సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కర్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి నల్లవల్లి రమేష్, నాయకులు మైపాల్ శీను, గ్రామస్తులు వాసు విట్టల్ రామ్లాల్ రమేష్ తదితరులు ఉన్నారు.


ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న డాక్టర్ సౌజన్య

## మెరుగైన సేవలకు డాక్టర్ సౌజన్యకు ప్రశంసాపత్రం

**జోగిపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న మెరుగైన వైద్యసేవలకుగాను ఆమెను ప్రశంసాపత్రంతో సత్కరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీనివల్ల మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. తమ ఆసుపత్రిలో ఇక ముందు వైద్యసేవలు మరింత మెరుగ్గా అందేలా చూస్తామని తెలిపారు.

## నేటి మహాసభలను జయప్రదం చేయాలి

**సిర్గాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటియు డివిజన్ నాయకులు సతీష్ పేర్కొన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో జరిగే మహాసభలకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పంచాయితీ కార్మికులు తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

### చిలుముల విఠల్‌రెడ్డికి ఘన నివాళులు

**కౌడిపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్యే చిలుముల విఠల్‌రెడ్డి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ అన్నారు. కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే చిలుముల విఠల్ రెడ్డి 109వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ చిలుముల సుహాసినిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కౌడిపల్లి గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట ఆయన విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకలకు డిసిసిపి రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌడ శ్రీనివాస్‌గుప్తా, సంఘ సేవకులు గంగాధర్, కుర్మసంఘం నాయకులు కుర్మ లక్ష్మన్, నాండ్ల వెంకటేశం గుప్తా, చిరంజీవి, శ్రీనివాస్, జగన్, చంద్రం కిషోర్‌గౌడ్, రాజు, సునీల్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన పైడి శ్రీధర్ గుప్తా

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే

**నర్సాపూర్ ఆగస్టు 16, ప్రభాతవార్త:** శ్రీమంతుడు పార్టీ వ్యవస్థాపక అధినేత పైడి శ్రీధర్ గుప్తా శ్రీమంతుడు పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పైడి శ్రీధర్ గుప్తాను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా పైడి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై తన శ్రీమంతుడు పార్టీని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పటిష్ట కోసం నిరంతరం ప్రజల్లో ఉండి నాయకులతో కలిసిమెలిసి పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాచునూరి రాజు యాదవ్, మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, హబీబ్ ఖాన్, ఆంజనేయులు గౌడ్, సుధీర్ రెడ్డి, అశోక్, సుధీర్ గౌడ్, హరీష్ వర్ధన్, రిజ్వాన్ ,కుమ్మరి నాగేష్, నరేందర్ రెడ్డి, బిక్షపతి గౌడ్, హకీం, రవిశంకర్, మున్ను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శ్రీధర్‌గుప్తాకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మదన్‌రెడ్డి



మాట్లాడుతున్న సాయిలు

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి : టిఎస్‌యుటిఎఫ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 16 ప్రభాతవార్త :** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 'భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై సంగం కార్యాలయంలో స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రాథమికమైన సవాళ్లు ముందుకు వచ్చాయని ముఖ్యంగా రాజ్యాంగ విలువలైన సామ్యవాద, లౌకిక పదాలను తొలగించాలనడం భారత రాజ్యాంగాన్ని విస్మరించడం అన్నారు. జీఎస్టీ పేరుతో గతంలో ఎన్నడు లేనంత పన్నుల భారం మోపారన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ నాయకులు పి.శ్రీనివాసరావు, ఆర్.సింహాచలం, బి.కమలాకర్‌రావు, సంజీవయ్య, మోసిన్, సైమన్, మునేష్, జ్యోతి, బసవరాజ్, మధు, బదిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా బుచ్చేష్ యాదవ్



బుచ్చేష్ యాదవ్ కు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న రాధా మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్ ఆగస్టు 16, ప్రభాతవార్త:** బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సాపూర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ వనముల బుచ్చేష్‌యాదవ్ నియమితులయ్యారు. శనివారం మెదక్ పార్టీ కార్యాలయంలో బుచ్చేష్‌యాదవ్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్‌కు బుచ్చేష్ యాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చేష్‌యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి ఇచ్చినందుకు బాధ్యతగా నడుచుకుంటూ బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, నారాయణరెడ్డి, బాదే బాలరాజ్, ఎస్టి మోర్చా నాయకులు రాములునాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా బాదే బాల్‌రాజ్

**నర్సాపూర్ ఆగస్టు 16, ప్రభాతవార్త:** బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శిగా నర్సాపూర్ పట్టణానికి చెందిన బాదే బాల్‌రాజ్ నియమితులయ్యారు శనివారం మెదక్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బాదే బాల్ రాజ్ ను బిజెపి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాదా మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాదే బాల్ రాజ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి బిజెపి పార్టీ పటిష్టవంతానికి తన వంతు కృషి చేస్తానన్ని బిజెపి పార్టీ గెలుపు కోసం అందరిని కలుపుకొని విజయం సాధించే దిశగా పనిచేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ నారాయణ రెడ్డి రాములు నాయక్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు



బాల్‌రాజ్‌కు నియామక పత్రాన్నిఅందజేస్తున్న రాదా మల్లేష్ గౌడ్

# అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న బిఆర్‌ఎస్ నాయకులు

### కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంతోపాటు జహీరాబాద్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, ఆత్మకమిటీ చైర్మన్ పి రామలింగారెడ్డి మండిపడ్డారు. శనివారం పట్టణంలోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ సారథ్యంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను బిఆర్ఎస్ నాయకులకు ఇబ్బందికరంగా మారాయన్నారు. ఈ నెల 14న డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇళ్లు రానివారిని రెచ్చగొట్టి కాంగ్రెస్‌పై దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. 134 ఇండ్లు పొందిన వారిపై ఫిర్యాదు రావడంతోనే ఇండ్లను అందచేయలేదని, విచారణ జరిగి అర్హులైతే ఇండ్లను అందచేస్తామన్నారు. గత శాసనసభ ఎన్నికల ముందు డబుల్ బెడ్ రూ ఇండ్లు పూర్తికాకున్నా హడావిడిగా బిఆర్ఎస్ పంపిణి చేసిందని విచారం వ్యక్తం చేశారు.

సమావేశంలో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పి నరసింహా రెడ్డి, మక్సుద్, ఎంపి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి శుక్లవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండి ఖాజా మియా, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే భీమయ్య, మాజీ కౌన్సిలర్లు మోతిరాం, యూనుస్, జాంగిర్, తహెరా బేగం, రాములునేత, నాయకులు ఎండి మోయిస్, శ్రీనివాస్‌గౌడ్, హిమాయత్, నస్రుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.


చెరువులను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

## భారీవర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్

**గుమ్మడిదల ఆగస్టు 16 (ప్రభాతవార్త) :** మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పరమేశం అన్నారు. ఈ సందర్భంగా శనివారం చెరువులను ఎస్సై లక్ష్మీ ‌ కాంత్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ నిరవధికంగా పడుతున్న ఈ వర్షానికి పాడుబడ్డ ఇళ్లల్లో ఉండరాదని అలాగే చెరువులు కుంటలు నాలలు నిండి పొంగి పొర్లే అవకాశం ఉన్నందున గ్రామాల్లోని అధికారులు రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చెరువులను కుంటలను 24 గంటలు పరిశీలిస్తు ప్రజలు అప్రమత్తం చేస్తూ కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకుండా ఇళ్లలోనే ఉంటూ ఎప్పటికప్పుడు గ్రామ మండల అధి కారులతో అనుసంధానం ఏర్పరచుకొని సమాచారం చేరవేయాలని కోరారు. అలాగే ప్రజలు వేడి నీరు వేడి ఆహారం తీసుకొని పలు రకాల వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఈ సమయంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున సాధ్యమైనంత మట్టుకు శుభ్రత పాటించి ఇళ్లల్లోనే ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలంలో నీరు ఉండకుండా చూసుకోవాలి : ఎవో

**చిలిపిచెడ్, ఆగస్ట్ 16(ప్రభాతవార్త) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చండూర్, చిట్కుల్ ఫైజాబాద్ గ్రామంలో మండల వ్యవసాయాధికారి రాజశేఖర్‌గౌడ్ పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి, పత్తి పంటలో నీరు నిలిస్తే వెంటనే బయటకు పంపేందుకు మురుగునీటి కాలువలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎరువుల వాడకం, పురుగు మందుల పిచికారిని తాత్కాలికంగా నిలిపివేయాలని, పంటల వారీగా పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్, రాజు, తదితరులు ఉన్నారు.

## కొరివి కృష్ణస్వామికి ఘన నివాళాలు

**గుమ్మడిదల, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ముదిరాజుల ఐక్యత కోసం కృషి చేసిన కొరివి కృష్ణస్వామి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గ్యారల మల్లేష్‌ముదిరాజ్ అన్నారు. శనివారం ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి కృష్ణస్వామిముదిరాజ్ 132వ జయంతి వేడుకల సందర్భంగా గుమ్మడిదల నూతన ముదిరాజ్ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్యారల మల్లేష్ మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమానికి కృష్ణస్వామి ఎంతో కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింతల వీరేష్, అన్నారం బిక్షపతి, గుమ్మడిదల ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు భద్రయ్య, నర్సింలు, ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, నారాయణస్వామి, శ్రీశైలం, ధనుంజయ్, శంకర్, రమేష్, బండాల శంకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**మునిపల్లి, జూలై 4(ప్రభాతవార్త):** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలని మునిపల్లి ఎస్సై అన్నారు. అపరిచిత వ్యక్తులతో స్నేహం చేసి మోసపోకూడదని ఎస్సై అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైం, డ్రగ్స్, ఫోక్స్ చట్టం, బాల్య వివాహాలకు సంబంధించి అవగాహన కల్పించారు. అత్యవసరంగా పోలీసు సేవలు కావల్సి వచ్చినప్పుడు 100ఎ నెంబరుకు దయల్ చేయాలన్నారు. విద్యార్థులు పెడదారి పట్టి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని, వినియోగంతో బానిసలుగా మారి మన ఆరోగ్యం మన అదుపులో ఉండదన్నారు. మైనర్లను లైంగికంగా వేదించడం వల్ల ఫోక్సో కేసు నమోదయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది వున్నారు.

## వీధుల్లో మురుగు నీరు-ప్రజలకు తప్పని తిప్పలు


సిర్గాపూర్‌లో వీధుల్లో మురుగునీటి దృశ్యం

**సిర్గాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పలువీధుల్లో మురుగు నీరు ప్రవహిస్తుండటంతోపాటు కాల్వలు మురుగునీటితో దుర్గంధంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో ఎక్కడ అనారోగ్యాలకు గురవుతామో అన్న భయంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో తిరిగాడే ప్రజలు ముక్కున వేలేసుకుని తిరిగాడాల్సి వస్తోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అధికారులు స్పందించి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కూలిన ఇంటి గోడ

**నాగల్‌గిద్ద, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూడూరు గ్రామంలో కురుస్తున్న వర్షాలతో తుజమ్మకు చెందిన ఇంటి గోడలు శనివారం కూలిపోయాయి. అధికారులు స్పందించి తనకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని రెవిన్యూ అధికారులకు వినతి చేస్తున్నారు.

## దాతల సహాయం అభినందనీయం

చిన్నశంకరంపేట, ఆగస్టు 16,ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండల పరిధి రుద్రారంలోని అంగన్‌వాడీ కేంద్రంకు శనివారం అమీర్ కుర్చిలు, రఫీక్ విద్యార్థులకు దుస్తులు, మంద్రు ప్రసాద్ విద్యార్థులకు గ్ర్యాడువేట్ దుస్తులు, ప్రసాద్ పలకలు, టీవీరమేష్ బహుమతులను అందించారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడు సహయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన వారికి మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఉపాధ్యాయుడు సత్యనారాయణ, సలీములు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 16,ప్రభాతవార్త:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మాలతి సూచించారు. శనివారం చిన్నశంకరంపేట నుండి దరిపల్లికి వెళ్లే మార్గంలో నిర్మాణంలోఉన్న వంతెనను పరిశీలించారు. అనంతరం జంగరాయి పంచాయతీ పరిధిలోని సర్వన్ తండాలోని పురిగుడిసెలు, శిథిలావస్థలో నివాస గృహాలలో నివాస ముంటున్న మహిళలతో మాట్లాడారు. పునరావాస కేంద్రాలకు వెల్లాలని వారికి సూచించారు. భారీ వర్షాల దృష్ట అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శిథిలావస్థకు చేరి కూలడానికి స్దింగా ఉన్న నివాసాలను గుర్తించి వారికి పునరావాసా కేంద్రానికి తరలించాలని పంచాయాతీ కార్యదర్శులకు సూచించారు. వ్యవసాయ పోలాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమె వెంట ఆర్ఐ రాజు ఉన్నారు.


జంగరాయి సర్వన్ తండాలో పూరిగుగిసెను పరిశీలిస్తున్న తహసీల్దార్ మాలతి



ఎలకుర్తి వద్ద గుండు వాగు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో

**టేక్మాల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** కురుస్తున్న భారీ వర్షాలకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. శనివారం టేక్మాల్ మండల పరిధిలోని ఎలకుర్తి గ్రామంవద్ద ప్రవహిస్తున్న గుండువాగును పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద స్థాయిలో ఉన్న చెరువులను కుంటలను గుర్తించి మరమ్మతులు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. పాటుపడ్డ ఇళ్లల్లో నివాసం ఉండొద్దన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందులో తాసిల్దార్ తులసీరామ్. గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ. నాయకులు యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఉన్నారు.

## మంజీర నదివైపు ఎవరూ వెళ్లొద్దు : తహసీల్దార్

**టేక్మాల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** మంజీర నది వైపు ఎవరూ వెళ్ల వద్దని టేక్మాల్ తహశీల్దార్ తులసిరాం అన్నారు. శనివారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల , ప్రాజెక్టుకు 24 వేల క్యూసెక్కులు వరద నీరు వస్తున్నది. ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా వరద నీటి విడుదల ఉదృతి మరింత పెంచడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్ల కాపరులు, చేపల వేటకు పోయే వారు నది లోనికి వెళ్ల వద్దని హెచ్చరించారు. అత్యవసరం ఉంటే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ఆయన సూచించారు.

## నాచగిరిలో భక్తుల సందడి



శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

**వర్గల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో శ్రావణమాసం నాలుగవ శనివారం సందర్భంగా భక్తులతో సందడిగా మారింది. శనివారం, ఆదివారం రెండు రోజులు సెలవు కావడంతో జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అశేష సంఖ్యలో ఆలయానికి చేరుకొని పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో 49 మంది జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపించుకోగా 9 మంది స్వామివారికి నిజాభిషేకాలు, 7 జంటలు స్వామివారి నిత్య కళ్యాణములు జరిపించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత కళ్యాణ్‌కార్ నర్సింగరావు

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** ప్రజాపాలన, ఆరు గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ నాయకుడు కళ్యాణ్‌కార్ నర్సింగరావు అన్నారు. శనివారం ఉదయం రైతులు పాస్‌బుక్కులతో యూరియా కోసం వర్షం పడుతున్నా లైన్‌లో నిల్చోగా వారి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా, నీటి కోసం రైతులు రోడ్డెక్కిన సంఘటనలు లేవని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు అన్నీ ఇబ్బందులే ఉన్నాయని అన్నారు. గజ్వేల్ పట్టణంలో యూరియా రాక్ పాయింట్ ఏర్పాటుచేసి చుట్టుపక్కల జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు యూరియా పంపించే ఆలోచన చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు. తెలంగాణ ప్రజాధనంతో ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడా యూరియాను అందజేయాలని డిమాండ్ చేశారు.

## బెస్ట్ డాక్టర్‌గా ప్రశంస పత్రం అందుకున్న డాక్టర్ అఖిల

**కొండపాక, ఆగస్టు 16, ప్రభాతవార్త :** సిబ్బంది సహకారంతో తాను పని చేసిన అతి తక్కువ కాలంలోనే బెస్ట్ డాక్టర్‌గా ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటి వరకు పని చేసి వెళ్లిన డాక్టర్ అఖిల అన్నారు. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె.హైమావతి చేతుల మిదుగా ప్రశంస పత్రం తీసుకోవడం అనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలు, సిబ్బందితో మమేకం కావడంతోనే తక్కువ సమయంలో పిహెచ్‌సికి, మంచి పేరు తీసుకురావడం సాధ్యపడిందన్నారు. ఆరోగ్యకేంద్రానికి వచ్చే పేషంట్లతోను, సాధారణ డెలివరీలు చేయడంలోను పిహెచ్‌సి పారా మీటర్స్ నందు పిహెసిని ఉన్నత స్థాయికి తీసుకురావడంతో ప్రశంస పత్రం లభించినట్లు అమె తెలిపారు. పిహెచ్‌సిలో సిబ్బంది అందరిని సమన్వయం చేస్తు వారితో పని చేయించడం జరిగిందన్నారు. సిబ్బంది సహకరం ఉంటే ఎంతటిపనైె సాధ్యమవుతుందన్నారు. తాను జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకునేలా సహకరించిన సిబ్బందికి అమె కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రి చేతుల మిదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న డాక్టర్ అఖిల

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



జ్యోతిబాపూలే కళాశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి

**కోహెడ, ఆగస్టు 16,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు పట్టిక, ఇన్ పేషంట్, ఆరోగ్య మహిళ, వ్యాక్సినేషన్ తదితర రిజిస్టర్లను పరిశీలించారు. హాజరు పట్టికలో ఎలాంటి లీవ్ మంజూరు లేకుండా విధులకు గైర్హాజరైన సిబ్బంది విజయ, సతీష్‌కుమార్, అధికారి అనుమతి లేకుండా మెడికల్ లీవ్‌లో ఉన్న ఆయుష్ డాక్టర్ కిరణ్‌కుమారి, డిప్యూటేషన్ క్యాన్సల్ చేసిన వాపస్ వెళ్లకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తున్న లద్నూర్ పిహెచ్‌సి నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన నర్సింగ్ స్టాఫ్ పూజలపై చర్య తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. అసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని...అసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట తహశీల్దార్ మహమ్మద్ సమీర్‌ఖాన్, ఎంపిడివో కృష్ణయ్య తదితరుల ఉన్నారు.

**విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి**

**కొండపాక, ఆగస్టు 16, ప్రభాతవార్త :** విద్యార్థులకు రుచికరమైన భోజనం వండి పెట్టాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. శనివారం మధ్యాహ్నం పాత మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలుర గురుకుల పాఠశాలను అమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. కామన్ డైట్ పాటించాలని, కూరల నాణ్యత మెరుగవ్వలని, కూరగాయలు నాణ్యమైన అహార పదర్థాలతో రుచిగా వండి విద్యార్థులకు పెట్టలని వంట సిబ్బందిని అదేశించారు. వంటగదిలోపల బయట, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



కొరివి కృష్ణస్వామికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## కృష్ణస్వామికి ఘన నివాళులు

**చిన్నకోడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** హైదారాబాద్ నగర రూపకల్పన వెనుక కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ శ్రమ ఎంతో ఉందని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని ముదిరాజ్ పెద్దమ్మ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కొరివి కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం, ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, ఇట్టబోయిన శ్రీనివాస్, చెరుకు పెద్దులు, చికెన్ సత్తి, కొత్త శంకర్, కోరబోయిన పెద్ద శ్రీనివాస్, తుమ్మల తిరుపతి, అంబటి కనకయ్య, దాసరి రాజశేఖర్, కోరబోయిన రవి, గుడిపల్లి వికాస్, కోరబోయిన యాదగిరి, శరత్‌బాబు, చెరుకు సత్తయ్య, ఉప్పరబోయిన సంతు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

మండల పరిధిలోని పాలమాకులలో కొరివి కృష్ణస్వామి జయంతిని ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొరివి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొరివి కృష్ణస్వామి హైదారాబాద్ మొదటి మేయర్‌గా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు రాగుల సారయ్య, వేణుచక్రవర్తి, వెల్పుల ఐలయ్య, దుంబాల శ్రీనివాస్, ఓజాల్, గీకురు లక్ష్మణ్, గుల్ల మల్లయ్య, గుడిపల్లి చంద్రయ్య, రాజు, సత్తయ్య, సాయిలు, రాజయ్య, కనకయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చిన్నకోడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లాయిపల్లి గ్రామానికి చెందిన రామంచ రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్‌గౌడ్ బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఉడత ఎల్లయ్య, ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు మొక్కుల పంపిణీ

**కోహెడ, ఆగస్టు 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సముద్రాల గ్రామంలో శనివారం బాలవికాస అనుబంధ సంఘం జనవికాస ఆధ్వర్యంలో మామిడి, నిమ్మ, కొబ్బరి, అపిల్ తదితర రకాల మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు జ్యోతి, నిర్మల, వెల్పుల బాలమణి పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్సీ

**వర్గల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** ఎమ్మెల్సీ నిధులతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం శేరిపల్లి గ్రామంలో శనివారం హైమాస్ట్ లైట్లు ప్రారంభించడంతోపాటు సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అయితే గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాల్వల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాలు, పంచాయతీ భవనాలు, వైకుంఠదామాలు, పారిశుద్య కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణకు ట్రాక్టర్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నిధులు కేటాయించి గత ప్రభుత్వంలో చేపట్టిన పనులను యదావిధిగా కొనసాగించాలని వివరించారు. కార్యక్రమంలో టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు, మాజీ జెడ్‌పిటిసి బాలుయాదవ్, తాజా మాజీ సర్పంచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెరువును పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

**కంగ్టి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండలంలోని రాసోల్, మూర్కంజాల్ గ్రామ చెరువులను నారాయణఖేడ్ డిప్యూటి కలెక్టర్ ఉమా హారతి సందర్శించి పరిశీలించారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల నిండిన చెరువులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట కంగ్టి సీఐ వవెంకట్‌రెడ్డి, ఎస్సై దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్, గ్రామస్థులు ఉన్నారు.

### మైనంపల్లి హనుమంతరావుకు గజ్వేల్‌తో సంబంధం లేదు

**కొండపాక, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు గజ్వేల్ నియోజకవర్గంతో ఏలాంటి సంబందంలేదన్నారు. శనివారం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద, రాజీవ్ రహదారిపై మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దిష్టి బొమ్మను యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి నియోజకవరంలో కొంత మంది కోవర్టులను పెట్టకొని పార్టీకి నష్టం కలిగేలా చేస్తున్నారని మండి పడ్డారు. మాజీ ఎమ్మెల్యే, డిసిపి అధ్యక్షుడు తూంకుంటా నర్సా రెడ్డి ప్రతిష్టను దిగజర్చడం కోసం కులాలతోటి, మతాలతోటి రాజకీయాలు చేస్తు కేసులు పెట్టిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్‌లకు తొత్తులుగా మారి నర్సారెడ్డిపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజు నర్సారెడ్డి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి అయన సాయం త్రం వరకు మిటింగ్ నిర్వహించారని తెలిపారు. భవిష్యత్‌లో మైనంపల్లికి, మైనంపల్లి వర్గీయులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఇక నుండి మైనంపల్లిని గజ్వేల్ నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వెముల బాబు, మెరుగు ప్రబాస్, మల్లికార్జున్, త్రినేష్, రాజశేఖర్, ప్రవీణ్, నరేష్, మల్లేషం, యాదగిరి, రమేష్, కరుణాకర్, సుదర్శన్, పాల్గొన్నారు.



మైనంపల్లి హన్మంతరావు దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం



గంగమ్మ తల్లికి తెప్పను వదులుతున్న మదన్‌రెడ్డి, తదితరులు

### కట్ట మైసమ్మకు మాజీ ఎమ్మెల్యే పూజలు

## నిండుకుండలా మారిన రాయరావు చెరువు

**నర్సాపూర్ ఆగస్టు 16, ప్రభాతవార్త:** పట్టణంలోని రాయరావు చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నిండి పోయి అలుగు పారుతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మాచినూరి రాజు యాదవ్ ,మురళీధర్ యాదవ్ లు శనివారం రాయరావు చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తో పాటు రేణుక ఎల్లమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెరువులో గంగమ్మ తల్లికి తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించి తెప్పను చెరువు నీటిలో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు అనుకూలంగా వర్షాలు భారీగా కురిసి నర్సాపూర్ రాయరావు చెరువు నిండుకుండలా మారడం సంతోషకరమన్నారు ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు అందరూ రావడం హర్షణీయమన్నారు.పార్టీ కతీతంగా అందరూ నాయకులు కలిసికట్టుగా ఉండి నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం ,శ్రీనివాస్ గుప్తా,రమణారావు, సురేష్ నాయక్ ,రిజ్వాన్,నాయకులు రవి శంకర్, శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి నాగేష్, హబీబ్ ఖాన్, సుధీర్ గౌడ్, రవీందర్ యాదవ్ ,సుధీర్ రెడ్డి, శ్రావణ్ కుమార్,నరేందర్ రెడ్డి, హకీం, ఇలియాస్ ఖాన్ ,రావుఫ్, కమలాపూల్ సింగ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మెదక్ టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** పట్టణంలో శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల అధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. అలాగే పట్టణంలోని పలుచోట్ల జడకొప్పు, ఉట్టి కొట్టడం శ్రీ కృష్ణుడి జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బీరంగూడలో...**

**అమీన్‌పూర్, ఆగస్టు 16(ప్రభాతవార్త):** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని.. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం గుట్టపై ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

**జోగిపేటలో...**

**జోగిపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** శ్రీక్రిష్ణ జన్మాష్ఠమి వేడుకలను జోగిపేటలో శనివారం ఘనంగా నిర్వహించారు. ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. జోగిపేటలోని శ్రీవేణుగోపాలస్వామి మందిరంలో ఉదయం ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం పల్లకీలో శ్రీక్రిష్ణుడి విగ్రహాన్ని ఊరేగించారు. చిన్నారులు రాధాక్రిష్ణులు, సత్యభామ, గొల్లబామల వేషధారణలలో పాల్గొన్నారు.పల్లకీలో ఊరేగింపు పట్టణంలోని గౌని వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి మందిరం, మద్యరంగం, హనుమాన్ మందిరం, గౌని చౌరస్తాలో ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మద్యరంగం వద్ద నిర్వహించిన ఉట్టీ కార్యక్రమంలో ఉట్టీ పగలగొట్టిన ఇద్దరు చిన్నారులకు వేయి రూపాయల చొప్పున నగదు బహుమతిని అందచేశారు. హనుమాన్ మందిరంలో చిన్నారి చేసిన భరతనాట్యం అందరినీ ఆకట్టుకుంది.ఇక్కడ పలువురికి భగవద్గీత పుస్తకాలను అందచేశారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండలంలో శనివారం శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో చిన్నారులు రాధ, కృష్ణుడి వేషాధారణలతో చేసిన అల్లర్లు ఆకట్టుకున్నాయి. చిరుజల్లులు ఓవైపు కురుస్తున్నా గ్రామాల్లో యువకులు ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టిని ఆనందోత్సహాలతో పగలగొట్టారు. అమీరాబాద్‌లోని పురాతన ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏక్‌నాథ్‌పాటిల్, అవినాష్ పాటిల్, రాము, అశోక్‌పాటిల్,ఆనంద్, కిషన్‌రావు, జగదీష్, దొండివ, దిగంబర్, ప్రభు, సిద్దు, కృష్ణ, దత్తు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీసరస్వతి శిశుమందిరంలో...**

**కంది, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిరం పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు చిలిపి కృష్ణుడి వేషాధారణతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మల్లన్న సన్నిధిలో...**

**కొమురవెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో శనివారం శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారి గంగరేని చెట్టు ప్రాంగణంలో ఒగ్గు పూజారులచే శ్రీకృష్ణుని వేషం, గొల్లభామ వేషధారణలతో జానపద పాటలతో వచ్చిన భక్తులను ఎంతో సంతోష పరిచి ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పుర వీధులలో ఘనంగా ఊరేగించారు. అలాగే పంచరంగులతో 51 వరుస స్వామి వారి పట్నం వేసి ఆలయ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

కార్యక్రమంలో ఆలయ ఈవో అన్నపూర్ణ, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**పాండురంగాశ్రమంలో...**

**మర్కుక్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని శ్రీపాండురంగ ఆశ్రమంలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. శ్రీరుక్మిణీ పాండురంగస్వామికి పూజలు చేయడంతో పాటు స్వామివారికి వెన్నమీగడ పాల పదార్థాలు మధుర నైవేద్యాలను నివేదించారు. పాండురంగస్వామి ఆలయం ముందు ఊయల కట్టి విద్యుత్ దీపాలతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఉదయం నుంచి ఉపవాసం ఉన్న భక్తులు పాండురంగని పూజలో పాల్గొని పరవశం చెందారు. చివరగా జోలపాటతో ఆ చిన్ని కృష్ణున్ని నిద్రపుచ్చడంతో వేడుకలు పూర్తయ్యాయి. ఈ వేడుకల్లో ఆశ్రమ నిర్వాహకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**సిద్దాపూర్‌లో...**

**సదాశివపేట, ఆగస్టు 16(ప్రభాతవార్త):** సిద్దాపూర్ కాలనీలోని శ్రీకృష్ణ మందిర్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి కీర్తిశేషులు ఓదెల విజయ్‌కుమార్ గుప్తా సతీమణి కవితగుప్తా ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. కృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు అందర్నీ ఆకర్షించారు. ఉదయం నుండి శ్రీకృష్ణ భగవానుడిని దర్శించడానికి సదాశివపేట చుట్టుపక్కల గ్రామాల వారు భారీగా తరలివచ్చారు. వారికి నిర్వాహకులు అన్నదాన ప్రసాదం కూడా ఏర్పాటు చేశారు ఓదెల కవిత గుప్తా ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**కంకోల్‌లో...**

**మునిపల్లి, ఆగస్టు 16(ప్రభాతవార్త) :** శ్రీకృష్ణయాదవ్ సేన ఆధ్వర్యంలో కంకోల్ చౌరస్తాలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ సంగారెడ్డి ఇంచార్జ్ రమేష్‌యాదవ్, మల్లేశం, సురేష్, రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమీ వేడుకలను ఘన్ఘఆ నిర్వహించారు. పట్టణంలోని యాదవ సంఘం భవన్‌లో కృష్ణాష్టమి వేడుకలను యాదవులు ఉత్సాహంగా జరుపుకున్నారు. పట్టణంలోని మహిళలు కృష్ణాష్టమీ సందర్భంగా చిన్నారులు కృష్ణుడి వేషధారణతో సందడి చేశారు. శ

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండలంలో శనివారం క్రిష్టాష్టమివేడుకలు ఘనంగా జరిగాయి. నాగ్సాన్పల్లిలోని శ్రీక్రిష్ణ ఆలయంలో అర్చకులు శ్యాంసుందర్ శర్మ పూజలుచేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. నార్సింగిలోని శ్రీసాయి స్కూల్లో చిన్నారులు గోపికలు, చిన్ని క్రిష్ణుని వేశధారణతో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామకూడళ్లలో ఉట్టి కొట్టారు.పాపన్నపేట పాతూర్లో గోపాల కాల్వల కార్యక్రమం నిర్వహించిఉట్టి కొట్టారు.

**మంజీరా విద్యాలయంలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 16, ప్రభాతవార్త :** పట్టణంలోని మంజీర విద్యాలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణుని దివ్యచరిత్రను , శ్రీకృష్ణుడు జన్మించినప్పటి నుండి గోకులలో చేసిన చిలిపి చేష్టలతో పాటు గోవర్ధనగిరినెత్తి, గోకులాన్ని ఎలా కాపాడాడో కన్నుల కట్టినట్టు చిన్నారులు చూపించారు. శ్రీకృష్ణ పూజ అనంతరం మోహన్ పంతులు విద్యార్థులకు శ్రీకృష్ణుని చిలిపి చేష్టలను వివరించారు. శ్రావణమాసంలో లభించే పండ్లు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, మీగడ, వంటి రుచికరమైన పదార్థాలు, వంటకాలు స్వామివారికి నైవేద్యంగా పెట్టారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, హెడ్మాస్టర్ సురేష్, మోనిక, మీనా, సౌమ్య, శ్రీనివాస్, జయప్రకాష్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**తడ్కపల్లిలో...**

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తడ్కపల్లి గ్రామంలోని శ్రీ విద్యారణ్య అవాస విద్యాలయంలో శనివారం శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణున్ని, గోపికల వేషధారణలతో నృత్యాలు చేసి చూపరులను అకట్టుకున్నారు. అనంతరం ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం, సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి సాంబశివరావు, పాఠశాల కార్యదర్శి నారాయణ, ఉపాధ్యక్షులు నారాయణ, సహాయ కార్యదర్శి వీరారెడ్డి, ప్రధానఆచార్యులు నవీన్, ఆచార్యులు మాతాజీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మెదక్‌లో కృష్ణాష్టమి వేడుకలలో చిన్నారులు



బీరంగూగలో...



జోగిపేట వేణుగోపాల స్వామి మందిరంలో



అమీరాబాద్ ఆలయంలో...




రామాయంపేట మంజీరా విద్యాలయంలో



సిద్దిపేటఓ ఉట్టికొడుతున్న చిన్నారులు



కంకోల్‌లో...



పావన్నపేటలో

